నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల
## కుమ్రంభీం ఆసిఫాబాద్

ఆదివారం 17 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 17, 2023
MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD
పేజీలు : 8
PAGES



నస్పూర్ : సమావేశంలో మాట్లాడుతున్న మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

## జాబితా సవరణను సమర్థవంతంగా నిర్వహించాలి

..8లో

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్
- అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, ప్రజాప్రతినిధులతో సమావేశం

# బాబోయ్ బియ్యం

**వారంలోనే అమాంతం పెరిగిన ధరలు**



- క్వింటాలుకు రూ.700 రూ.1000 పెరుగుదల
- బహిరంగ మార్కెట్‌లో రూ.6,400-రూ.7 వేలు..
- ధాన్యం పండించే రైతులకు పెరిగిన డిమాండ్..
- పొలాల వద్దకే వచ్చి కొంటున్న వ్యాపారులు
- భారతదేశం సహా ప్రపంచదేశాల్లో ఆహార సంక్షోభమే కారణం

.. మధ్యపేజీలో

**బియ్యం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి.** వారంలోనే అమాంతం పెరగడంతో సామాన్యులతోపాటు మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతు న్నారు. రూ.700 నుంచి రూ.1000 పెరగడంతో క్వింటాలు బియ్యానికి రూ.6400 నుంచి రూ.7 వేలు పలుకుతున్నాయి. ప్రధానంగా.. భారతదేశంలో సమృద్ధిగా వర్షాలు కురవకపోవడం, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలో వరి పంట దెబ్బతినడం, రష్యా-ఉక్రేయిన్ దేశాల మధ్య యుద్ధం వల్ల గోధుమలు పండకపోవడం, గోధుమలు మాత్రమే తినే ఉత్తర భారతదేశంలో బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం, ప్రపంచ దేశాల్లో ఆహార సంక్షోభం వంటి కారణాలతో ధాన్యానికి డిమాండ్ ఏర్పడింది. ఈ సీజన్‌లో గ్రేడ్-ఏకు రూ.2,203, కామన్ గ్రేడ్‌కు రూ.2,183 ప్రభుత్వం ఇస్తుండగా.. ప్రైవేట్ వ్యాపారులు రూ.3,100 నుంచి రూ.3,200 వచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా వడ్లు ఆరబెట్టకుండానే.. పొలాల వద్దకే వచ్చి డబ్బులిచ్చి మరీ తీసుకెళ్తున్నారు.

*- మంచిర్యాల, డిసెంబర్ 16(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



దుకాణంలో అమ్మకానికి ఉంచిన బియ్యం బస్తాలు

## మంచుకురిసే వేళలో..

**క్లిక్..క్లిక్..**

**ఉమ్మడి జిల్లాను చలి వణికిస్తున్నది.** ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోగా.. తీవ్రత పెరిగింది. సాయంత్రం ఆరింటి నుంచి ఉదయం తొమ్మిది గంటల దాకా పొగమంచు కమ్మేస్తున్నది. శనివారం ఉదయం గుడిహత్నూర్‌లోని గుట్టలు.. పచ్చని పొలాలపై మంచు కురుస్తుండగా 'నమస్తే తెలంగాణ' తీసిన ఈ ఫొటో కనువిందు చేస్తున్నది. ఇలాంటి మరిన్ని దృశ్యాలు మీ కోసం.. *- ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్, డిసెంబర్ 16*

.. మధ్యపేజీలో



# పులులకు రాచబాట..

.. మధ్యపేజీలో

టైగర్స్‌కు సురక్షిత ప్రాంతంగా ఆసిఫాబాద్ జిల్లా అడవులు

- తడోబా, తిప్పేశ్వర్ నుంచి వచ్చి స్థిరనివాసం
- సత్ఫలితాలు ఇస్తున్న సంరక్షణ చర్యలు
- కవ్వాల్‌లో పెరుగుతున్న సంఖ్య
- ప్రస్తుతం 14 వరకు ఉన్నట్లు అంచనా
- ఇక్కడ పుష్కలమైన నీటి వనరులు, వన్యప్రాణులు ఉండడమే కారణం



పెంచికల్‌పేట్ అడవుల్లో కెమెరాలకు చిక్కిన పులి (ఫైల్)

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా** అడవులు పులుల ఆవాసానికి కేరాఫ్‌గా నిలుస్తున్నాయి. ఈ ప్రాంతం తడోబా, ఇంద్రావతి అభయారణ్యాలకు కారిడార్‌గా ఉండడంతో స్వేచ్ఛగా రాకపోకలు సాగిస్తున్నాయి. దట్టమైన ఫారెస్ట్, నీటి వసతికి తోడు వాటి ఆహారానికి కావాల్సిన అనేక వన్యప్రాణులు ఉండగా, ఇక్కడికి వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. దీనికితోడు అటవీ అధికారులు చేపడుతున్న సంరక్షణ చర్యలు వాటి సంతతి పెరిగేందుకు కారణమవుతున్నాయి.

*- కుమ్రంభీం ఆసిఫాబాద్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ)*